## దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు..?






# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd



## వైకుంఠ ఏకాదశికి సిఎంకు ఆహ్వానం






Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 362 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 25 డిసెంబర్ 2025




## మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

**బాహుబలి రాకెట్ ప్రయోజం విజయవంతం**

**అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్**

**తిరుపతి,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు మిగతా2లో...



**బీఆర్ఎస్ పార్టీ,కేసీఆర్ చరిత్ర ఖతమే... మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు.**

**ఇవాళ చెబుతున్నా మీడియా మిత్రులు రాసుకోండి.. 2029 ఎన్నికల్లో (ఒకవేళ 119 సీట్లే ఉంటే).. 80కి పైగా సీట్లతో మా ప్రభుత్వం ఏర్పాటవుతుంది. ఒక వేళ 150 సీట్లకు పెరిగితే 100కు పైగా సీట్లతో తెలంగాణలో గెలుస్తాం, రెండోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెస్తాం: సీఎం రేవంత్**

# నేనున్నంత కాలం.. నీకు అధికారం కల్లే...

**మహబూబ్‌నగర్,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్ టార్గెట్ గా నిప్పులు చెరిగారు సీఎం రేవంత్ రెడ్డి. ఓ రేంజ్ లో కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి కేసీఆర్ తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. దీనికి అంతే ఘాటుగా బదులిచ్చారు సీఎం రేవంత్. కొడంగల్ లో కొత్త సర్పంచుల ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్ మాట్లాడారు. కేసీఆర్ పై విరుచుకుపడ్డారు. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం.. కేసీఆర్ ను అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం అని ముఖ్యమంత్రి రేవంత్ అన్నారు.అయ్య పేరు చెప్పుకుని బతికే నువ్వు.. గుంటూరు, గుడివాడలో చదువుకున్నావు..నీకేం తెలుసు తెలంగాణ గురించి, మా పౌరుషం గురించి. నువ్వు కాదు మొత్తం నీ జాతినంతా తెచ్చుకో. ఎక్కడికి రావాలో మిగతా2లో...

## తెలుగు రాష్ట్రాల్లో చలి కొరికేస్తోంది

**రాత్రిపూట గణనీయంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు**



**హైదరాబాద్, 24 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలుగు రాష్ట్రా లను చలి పులి భయపెడుతోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతున్నాయి. మిగతా2లో...

## డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు

- రద్దుకు రాష్ట్ర హైకోర్టు నిరాకరణ
- తదుపరి విచారణ జనవరి 20వ తేదీకి వాయిదా




**హైదరాబాద్,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. రెండు వారాల్లోగా డీజీపీల ప్యానెల్ లిస్టును యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)కి పంపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా డీజీపీ ఎంపిక ఉండాలని మిగతా2లో...

## ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

**ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెకు పరామర్శ**

**కొత్తబట్టలు పెట్టి, 50వేల చెక్కు అందచేత**

**వికాలాంగ మనవడికి లక్ష చెక్కు అందించిన పవన్**



**గుంటూరు,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామస్థురాలు ఇండ్ల నాగేశ్వరమ్మకు ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాలోని ఇప్పటం గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. నీ బిడ్డగా నీ ఇంటికి వచ్చానంటూ నాగేశ్వరమ్మ కాళ్లకు పవన్ నమస్కరించారు. ఆపై వృద్ధురాలికి మిగతా2లో...

## వాజ్‌పేయ్ ఆశయాలకు అనుగుణంగా మోడీ పాలన

**నేటి తరానికి వాజ్‌పేయ్ విలువలు ఆదర్శం**

**నేడు వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ**

**బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్**



**విజయవాడ,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. మిగతా2లో...



## సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ది చెప్పారు

**రేవంత్ రెడ్డి ఊరూరా ప్రచారం చేసినా ఫలితం రాలే**

**బిఆర్ఎస్ సర్పంచ్‌ల అభినందనలో హరీష్ రావు**

**మెదక్,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ దెబ్బకు సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికలంటేనే గడగడ వణుకుతున్నడని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన నర్సపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ సర్పంచ్‌లు, మిగతా2లో...

## సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త




**పెద్ద పంచాయితీలకు పది, చిన్నవాటికి 5 లక్షల నజరానా**

**నేరుగా విడుదల చేస్తానని ప్రకటన**

**గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు**

**గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన**

**కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి**

**కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి**

**మహబూబ్‌నగర్,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమవంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా2లో...

## నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు

**● రాబోయే స్థానిక ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం ● కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకం ● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజినరీ నేత ● టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమర్ గౌడ్**



**నిజామాబాద్,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో అత్యధిక కాంగ్రెస్ సర్పంచులు నిజామాబాద్ జిల్లాలోనే గెలుపొందారని.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటుతామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే జీవోలు పారదర్శకంగా ఉంటాయన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క జీవోను కూడా బహిర్గతం చేయలేదన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక విజన్ ఉన్న నాయకుడని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో రూ.1.70 లక్షల కోట్లు విలువైన పెట్టుబడులకు ఒప్పందం కుదరడం ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రజా ప్రభుత్వం పాలనలో పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం దిశగా ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. మిగతా2లో...

## పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

**● లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతాం ● కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక**



**కరీంనగర్,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామ పంచాయతీలకు నెల రోజుల్లోగా నిధులు విడుదల చేయా లని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడ లు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రం లోని పంచాయతీలకు నిధులు మిగతా2లో...

# సర్పంచ్‌లకు సీఎం రేవంత్ శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్నతమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడంగల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభినందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతిరెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయ్ ఆశయాలకు అనుగుణంగా మోడీ పాలన

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి జిల్లాలో వాజ్‌పేయి విగ్రహాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటి తరానికి వాజ్‌పేయి విలువలు ఆదర్శమని అన్నారు. వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా మోదీ అద్భుతమైన పాలన సాగిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్, వికసిత్ ఏపీ కోసం అందరం కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. సుపరిపాలన యాత్రలకు, సభలకు సహకారం అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 25న జరిగే వాజ్ పేయి భారీ విగ్రహం ఆవిష్కరణ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపునిచ్చారు. వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకుని అందరూ ఆశ్చర్యవ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సుపరిపాలన యాత్ర గురించి సీఎం చంద్రబాబుకు చెప్పిన వెంటనే ఆనందం వెలిబుచ్చారని తెలిపారు. ఈ యాత్రకు కూటమిపరంగా , ప్రభుత్వపరంగా సహకారం అందించారని చెప్పారు. ఈ యాత్రలు, సభల్లో కూటమి పార్టీల నేతలను భాగస్వామ్యం చేశారన్నారు. అటల్, చంద్రబాబులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లకు నాడు వాజ్‌పేయి సహకారం అందించారని గుర్తుచేశారు. సుపరిపాలన యాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారన్నారు. వాజ్‌పేయి ఈ దేశానికి చేసిన సేవకు, త్యాగాలను గురించి అందరూ ముక్త కంఠంతో కీర్తిస్తున్నారని తెలిపారు. ఈనెల 25న వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో స్మృతి వనం, విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ధర్మవరం నుంచి అమరావతి వరకు తమ యాత్రకు ప్రజలు నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలకు రోడ్లు, ఐటీ, టెలికం, పొలిటికల్ కనెక్టివిటీలకు ఆద్యులు వాజ్‌పేయి అని కొనియాడారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా ప్రజలు నుంచి వస్తున్న స్పందన అపూర్వమన్నారు. నేటి యువతరం, భవిష్యత్తుతరాలు వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకోవాలని సూచించారు. తాము ఏర్పాటు చేసిన విగ్రహాలు, యాత్ర ద్వారా వాజ్‌పేయి నుంచి చాలా మంది స్ఫూర్తి పొందుతున్నారన్నారు.

# నిజామాబాద్‌లో అత్యధిక సర్పంచ్‌ల గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వంపై అనవసరంగా విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కేసీఆర్ నోరు జారి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని మండలించారు. ఆయనలా దిగజారి తాము మాట్లాడమని చెప్పుకొచ్చారు. ప్రజలే కేసీఆర్ అండ్ కోకు బుద్ధి చెబుతారని వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు మంచి చేస్తున్న తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు విషం కక్కుతున్నారని ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వంలో ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఒక్క రూపాయి కూడా తాము దుర్వినియోగం చేయట్లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని వ్యాఖ్యానించారు. రైతులకు అవసరమైన విద్యుత్తు అందించేందుకు సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు సాగు చేసిన పంటలకు అవసరమైన నీరు అందించాలంటే విద్యుత్తు ఎంతో అవసరమని వివరించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ప్రజలు ఆశీర్వదించారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఫామ్‌హౌస్‌లో కూర్చున్న కేసీఆర్ బయటకు వచ్చి విమర్శిస్తున్నారని ఫైర్ అయ్యారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష నేత నేడు మాయమాటలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తాము సత్తా చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా, బీమా పథకం అమలు చేస్తున్నామని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పారు

(మొదటి పేజీ తరువాయి)

వార్డు మెంబర్‌ల సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గెలిచిన వారికి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. రేవంత్‌రెడ్డిని ఏకిపారేశారు. 'సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నా పక్షాన, బీఆర్ఎస్ పార్టీ పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు. ఈ గెలుపు మామూలు గెలుపు కాదు, అద్భుతమైన గెలుపు. ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకుని తిరిగినా ఫలితం దక్కలేదు. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేయరు. కానీ ఓడిపోతామనే భయంతో రేవంత్‌రెడ్డి ఊరూరు తిరిగిండు. 'అందిరికీ బతుకమ్మ చీరలు ఇచ్చిన, ఆ చీరలు కట్టుకుని వచ్చి కాంగ్రెపోళ్లకు ఓటేయాలె' చిల్లర మాటలు మాట్లాడిండు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ భంగపడింది. సాధారణంగా పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి 90 శాతం, వీలైతే 100 శాతం విజయాలు దక్కాలి. కానీ కాంగ్రెస్‌కు 64 శాతం ఫలితాలే వచ్చాయి. కాంగ్రెస్ 6 వేల సర్పంచ్ పదవులు గెలిస్తే, బీఆర్ఎస్ 4 వేల సర్పంచ్ పదవులు గెలుచుకుంది' అన్నారు.'బీఆర్ఎస్ హయాంల 32 జిల్లాపరిషత్‌లు మనమే గెలిచినం. 10 డీసీసీబీలు, 10 డీసీఎంఎస్‌లు ఉంటే వంద శాతం మనమే గెలిచినం. సర్పంచ్ ఎన్నికల్లో 80 నుంచి 90 శాతం మనమే గెలిచినం. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా 35 నుంచి 40 శాతం బీఆర్ఎస్ సర్పంచ్‌లను గెలిపించిండ్రు ప్రజలు. కాంగ్రెసోళ్లు పైసలు పంచి, సారా పంచి, గూండాగురి చేసినా గూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి 4 వేల మంది సర్పంచ్‌లుగా గెలువడం మామూలు విషయం కాదు. రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లేదు సచ్చిపోయింది అంటడు. కానీ నిద్రల గూడా బీఆర్ఎస్ పార్టీ గురించే కలువరిస్తడు. బీఆర్ఎస్ పార్టీ పేరు తీయకుండా, కేసీఆర్ పేరు తీయకుండా ఎప్పుడన్న మాట్లడుతడా రేవంత్‌రెడ్డి..? మల్ల మీదికెల్లి మేకపోతు గాంభీర్యం. ఓసారి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇగ బీఆర్ఎస్ పని అయిపోయింది. ఇక నుంచి ఆ పార్టీ విత్తనం కూడా మొలకెత్తనియ్యను అని శపథం చేసిండు. కానీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి గుండెల నుంచి 4 వేల మంది బీఆర్ఎస్ సర్పంచులు మొలకెత్తిండ్రు' అని వ్యాఖ్యానించారు. 'నీకు దమ్మంటే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టు. కారు గుర్తులేని సర్పంచ్ ఎన్నికలల్లనే 4 వేల మంది గెలిచిండ్రు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెడితే అండ్ల కారు గుర్తు ఉంటది. కారు గుర్తు అంటే కేసీఆర్ గుర్తు. జనం కారు గుర్తు మీద ఓట్లు గుద్దిగుద్ది సంపుతరు నిన్ను ఏమనుకుంటున్నవో. కారు గుర్తు ఉండే ఎన్నికలు పెట్టాలంటే కాంగ్రెస్ పార్టీకి భయం పట్టుకుంది. ఎన్నికలంటేనే రేవంత్‌రెడ్డి గడగడ వణుకుతున్నడు' అని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు.

# డీజీపీ శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులు

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ప్యానెల్ లిస్టును యూపీఎస్సీకి పంపిన తర్వాత కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి 20వ తేదీకి వాయిదా వేసింది. ఇటీవల తెలంగాణ డీజీపీగా శివధర్ రెడ్డిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని హైదరాబాద్‌కు చెందిన సోషల్ వర్కర్ టి. మధన్ గోపాల్ రావు హైకోర్టులో సవాల్ చేశారు.

ఈ ఏడాది సెప్టెంబర్‌లో ప్రభుత్వం జారీ చేసిన డీజీపీ నియామక ఉత్తర్వులు 2018 నాటి సుప్రీంకోర్టు జారీ చేసిన గైడ్ లైన్స్‌కు పూర్తి వ్యతిరేకమంటూ పిటిషనర్ వ్యక్తిగతం హాజరై ఈ కేసును హైకోర్టులో వాదించారు. డీజీపీ పదవి విరమణకు కనీసం 3 నెలల ముందుగానే యూపీఎస్సీకి రాష్ట్ర ప్రభుత్వం డీజీపీ భర్తీ వివరాలను సమర్పించాల్సి ఉందన్నారు.

అర్హులైన ఐపీఎస్ అధికారుల జాబితాను యూపీఎస్సీకి పంపడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. దాంతో శాశ్వత నియామక పక్రియ ఆగిందని వివరించారు. అనంతరం ఈ పిటిషన్‌పై హైకోర్టు పలుమార్లు విచారణ జరిపింది. తాజాగా డీజీపీ నియామక ఉత్తర్వులు రద్దు చేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది.

# వైకుంఠ ఏకాదశికి సిఎంకు ఆహ్వానం

**హైదరాబాద్,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదగిరిగుట్టలో వైకుంఠ ఏకాదశికి బారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని దర్శించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆలయ ఈఓ వెంకట్రావు, ఆలయ అర్చకులు ఆహ్వానించారు. సిఎంను ఆయన నివాసంలో కలిసిన వీరు స్వామి ప్రసాదాలను అందించి, వైకుంఠ ఏకాదశి దర్శానానికి ఆహ్వానించారు.



# మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో ఛైర్మన్ తెలిపారు.ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో చలి కొరికేస్తోంది

(మొదటి పేజీ తరువాయి)

రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వెల్లడించింది. తెలంగాణలోని అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. 26వ తేదీ వరకు పలు జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. 8 నుంచి 13 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పటాన్ చెరులో 8.4, రాజేంద్ర నగర్‌లో 9.5, హయత్ నగర్‌లో 11.6, బేగంపేటలో 12.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి మొదలైతే.. మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు కూడా చలి తగ్గటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అరకు, పాడేరు, చింతపల్లిలో 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్ర తలు నమోదు అవుతున్నాయి. ఉదయం పూట మంచు భారీగా కురుస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి విపరీతంగా ఉన్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులతోపాటు శ్వాస కోశ సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రత ఈ డిసెంబర్ నెలాఖరు వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

కొత్త బట్టలు ఇవ్వడంతో పాటు రూ.50 వేల నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం అందజేశారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుంచి రూ.5 వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో వృద్ధురాలికి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ.3 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్‌ను అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్‌కు రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ చెప్పారు. పవన్ రాకతో నాగేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గత వైసీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతోనే ఇళ్లను కూల్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. విషయం తెలిసిన వెంటనే అప్పట్లో గ్రామంలో పర్యటించిన పవన్.. బాధితులకు అండగా నిలిచారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ కూడా పవన్‌ను కలిశారు. ఎన్నికల్లో గెలిచాక తమ గ్రామానికి రావాలని పవన్‌ను వృద్ధురాలు కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పవన్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వృద్ధురాలిని పరామర్శించడంతో పాటు ఆమెకు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు

# పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయతీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# నేనున్నంత కాలం.. నీకు అధికారం కల్లే...

(మొదటి పేజీ తరువాయి)

చెప్పు. నువ్వు మా ఊరికన్నా రా, మేము నీ ఊరికన్నా వస్తాం.ఎవరు భయపడు తున్నారో సంగతి తేలుస్తా.గతంలో చెప్పా.. గజ్వేల్ కి వస్తా నీ నెత్తి మీద కాలు పెట్టి తొక్కుతా అని చెప్పా.ఇవాళ చెబుతున్నా మీడియా మిత్రులు రాసుకోండి.. 2029 ఎన్నికల్లో (ఒకవేళ 119 సీట్లే ఉంటే).. 80కి పైగా సీట్లతో మా ప్రభుత్వం ఏర్పాటవుతుంది. ఒక వేళ 150 సీట్లకు పెరిగితే 100కు పైగా సీట్లతో తెలంగాణలో గెలుస్తాం, రెండోసారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెస్తాం. ఇది మా సవాల్. కేసీఆర్, కేటీఆర్,హరీశ్, దయాకర్ రావు, వినోద్, కృష్ణారావు..2029లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తా, ఇది నా సవాల్ చేతనైతే కాసుకో.నీ రాజకీయం ఏంటో నేను చూస్తా. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డ మీద నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారం అనేది ఇక కల. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. ఎవడైనా చర్చించుకుంటే పొద్దుపోనప్పుడు మాట్లాడుకోవడానికి పనికొచ్చే చరిత్ర తప్ప.. భవిష్యత్తు తెలంగాణ రాష్ట్రానికి మీ వల్ల ఒరిగేది ఏమీ లేదు" అంటూ నిప్పులు చెరిగారు సీఎం రేవంత్ రెడ్డి.

# యేసు శాంతి స్వరూపుడు - ఆయన చూపిన మార్గం అందరికీ అనుసరణీయం

### జిల్లా సంక్షేమ అధికారి శ్రీ తుల రవి





**ములుగు, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, బాల సదనం, సఖి (OSC) కేంద్రాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా విభాగాల అధిపతుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి శ్రీ తుల రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు శాంతి, ప్రేమకు ప్రతీక అని, ప్రపంచ మానవాళికి శాంతి మార్గాన్ని బోధించిన మహనీయుడని తెలిపారు. యేసు చూపిన బాటలో ప్రేమ, సహనం, శాంతితో ప్రతి ఒక్కరూ జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా బాలసదనం చిన్నారులకు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, సఖి కేంద్రం సిబ్బందికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మినీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి అందరికీ పంచారు.

ఈ కార్యక్రమాన్ని సిబ్బంది, చిన్నారులు కలిసి ఆనందంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె. ఓంకార్, బాలసదనం సూపరింటెండెంట్ ఎ. కావ్య, సఖి (OSC) కేస్ అడ్మినిస్ట్రేటర్ లావణ్య, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది మహమ్మద్ మీర్జా బేగ్, ఇమ్రాన్, బాలసదనం–ములుగు చిన్నారులు, సఖి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్‌లైన్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చొద్దు:డీజీపీ శివధర్ రెడ్డి



**హైదరాబాద్, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర పోలీసులకు డీజీపీ శివధర్ రెడ్డి, పోలీసు సిబ్బందిని అంతర్గత లేఖ ద్వారా హెచ్చరించారు. సివిల్ వివాదాల్లో (కుటుంబ సంబంధాలు, ఆస్తి విభజన, భూమి వివాదాలు మొదలైనవి) పోలీసులు తలదూర్చకూడదని, అటువంటి విషయాల్లో జోక్యం చేసుకుంటే తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. "గీత దాటితే వేటు తప్పదు" అనే సూక్తి గుర్తుచేస్తూ, పోలీసు స్టేషన్లను పంచాయితీ అడ్డాలుగా మార్చి సివిల్ తగాదాలు సెటిల్ చేస్తే ఎవరైనా (హోం గార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకూ) బాధ్యుడవుతారని హెచ్చరించారు. "సివిల్ వివాదాలు సివిల్ కోర్టుల పరిధిలోకి వస్తాయి. ప్రతి పోలీసుకూ ఇది తెలుసు. అయినా వాటిపై దృష్టి సారించి, పోలీసు స్టేషన్‌లను సెటిల్మెంట్ సెంటర్లుగా మార్చడం తప్పు. ఇలాంటి ఫిర్యాదులు వస్తే, పార్టీలు/పంచాయితీలకు మళ్లించాలి" అని పేర్కొన్నారు. ప్రస్తుతం వివాదాలను పరిష్కరించిన స్టేషన్లు, అధికారులపై తక్షణమే వేటు (కఠిన చర్యలు) పడుతుంది. ఎస్పీలు, సీపీలు, హోం గార్డులు – ఎవరూ మినహాయింపు లేదు." అని తెలిపారు. పోలీసు యూనిఫామ్, అవినీతి కలిసి ఉండకూడదు. అక్రమాలు, నీతి లోపాలపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే అవినీతికి పాల్పడితే ప్రజల్లో నమ్మకం పోతుంది. మన ప్రవర్తన యూనిఫామ్‌కు గౌరవాన్ని, ప్రభుత్వానికి ప్రతిష్టను, సమాజంలో శాంతిని కల్పించాలి" అని కోరారు.

# దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు..?

### సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

### జనవరి 18న జరిగే బహిరంగసభను జయప్రదం చేయండి: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతదేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలవుతుందని, ఎన్డీఏ ప్రభుత్వం ప్రశ్నించే వారిని నిర్బంధాలకు గురి చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. నిన్నటి వరకు స్వదేశ పౌరులపైనే మావోయిస్టుల పేరుతో యుద్ధం చేసిన బిజెపి ఇప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న వారిని అరెస్టులు చేస్తుందని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో పగడాల మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ... మతం, కులం పేరుతో దేశ ప్రజలను విభజిస్తూ రాముడి పేరుతో ప్రజలను మభ్యపెడుతూ దేశాన్ని ఒక సంక్లిష్ట స్థితికి తీసుకెళ్లేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. ఆర్థిక వ్యవస్థను బిజెపి విధానాలు తీవ్రంగా దెబ్బతీశాయని, పెరుగుతున్న ఆర్థిక అంతరాలు దేశ భవిష్యత్తుకు పెనుముప్పుగా మారనున్నాయని ఆయన తెలిపారు. దేశ సంపదను ప్రైవేటు వ్యక్తులకు దోచిపెడుతున్న బిజెపి అర్బన్ నక్సల్స్ పేరుతో తనను ప్రశ్నించే వారిని నిర్బంధాలకు గురిచేసి జైళ్లలో పెట్టాలని ప్రయత్నిస్తున్న క్రమంలోనే ఇన్నయ్య అరెస్టు జరిగిందన్నారు. ఇటువంటి అరెస్టులను సిపిఐ తీవ్రంగా ఖండిస్తుందని, నిర్బంధాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి పోరాటం చేస్తామని కూనంనేని హెచ్చరించారు. బిజెపి అనుకూలురైన సంపన్న వర్గాల కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. కమ్యూనిస్టుల పట్ల కక్షపూరిత వైఖరిని అవలంభిస్తుందన్నారు. బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాట కార్యాచరణతో ముందుకెళ్తామని కూనంనేని తెలిపారు. పార్టీ 100వ ఆవిర్భావ దినోత్సవం డిసెంబర్ 26న వాడ వాడలా నిర్వహించాలని ఆయన తెలిపారు. ఉత్సహపూరిత వాతావరణంలో ఆవిర్భావ దినోత్సవాలను జరపడంతో పాటు శతాబ్ది ఉత్సవ సందేశాన్ని ప్రతి ఒక్కరికి చేరవేయాలన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరిగే చారిత్రిక సభకు ఐదు లక్షల మంది హాజరుకానున్నారని కూనంనేని తెలిపారు. వందేళ్ల పోరాట చరిత్రను నేటి తరానికి తెలియజేసే రీతిలో ఊరూవాడ ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామగ్రామానికి, ఇంటింటికి శతాబ్ది ఉత్సవ ముగింపు సమాచారాన్ని చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. 40 దేశాల నుంచి ప్రతినిధులు సౌహార్ద సందేశాలు ఇచ్చేందుకు వస్తున్నారని దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తూ అన్ని రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ చారిత్రిక ఉత్సవ బాధ్యతను ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు పార్టీ స్వీకరించడం అభినందనీయమని అదే రీతిలో ఏర్పాట్లు జరగాలని ఆయన కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాడి జెర్రి గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ నేత రామిడి రాజిరెడ్డిని అభినందించిన కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్



**గంగాధర డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం తాడిచెల్లి గ్రామానికి నూతన సర్పంచిగా ఎన్నికైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామిడి రాజిరెడ్డి గారిని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ గారు నేడు డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, తదితరుల సమక్షంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. రామిడి రాజి రెడ్డి గారు గతంలో ఒకసారి ప్రత్యక్ష ఎన్నిక ద్వారా మరొకసారి ఏకగ్రీవంగా గెలవడంతోపాటు ఈసారి కొంత విరామం తర్వాత ప్రజాబలంతో మరొకసారి గెలుపొందడం గొప్ప విషయమని అది వారి నాయకత్వ పటిమకు నిదర్శనమని కొనియాడినారు.

# పూలే - పెరియార్ - అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో పెరియార్ 52వ వర్ధంతి



**బెల్లంపల్లి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల సమీపంలో ఉన్న మహనీయుల విగ్రహాల వద్ద పూలే–పెరియార్–అంబేద్కర్ ఆలోచన వేదిక ఆధ్వర్యంలో ఆసియాన్ సోక్రటీస్, స్వాభిమాన ద్రావిడ ఉద్యమనేత, కులనిర్మూలన పోరాట యోధుడు ఇవి రామసామి పెరియార్ 52వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పెరియార్ జీవితం, ఆయన స్వాభిమాన ఉద్యమం, సామాజిక సమానత్వం, కులవివక్ష నిర్మూలన కోసం చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. నేటి సమాజంలో పెరియార్ ఆలోచనల ప్రాసంగికతను వివరించారు. ఈ కార్యక్రమంలో రంగ ప్రశాంత్ – ప్రధాన కార్యదర్శి,దుబాసి రవి – ఉపాధ్యక్షులు,గోడిసెల చంద్రమౌళి – కార్యదర్శి,వేల్పుల కనకయ్య – ముఖ్య సలహాదారు,ఉంద్రాల రవి – సహాయక కార్యదర్శి,జంగం డాక్టర్,రసకొండ ప్రసాద్,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

### రహదారి సదుపాయాలు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు మరింతగా పెరుగుతాయి

### ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన రాష్ట్ర డిప్యూటీ సీఎం





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజల సౌకర్యవంతమైన జీవనానికి, భవిష్యత్తుకు అనుగుణంగా కొత్త రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సీఎం ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం, బోనకల్ మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో, ముష్టికుంట్ల నుంచి చిరునోముల వరకు రూ. 3 కోట్ల 45 లక్షల అంచనా వ్యయంతో, రాయన్నపేట గ్రామంలో, రాయన్నపేట నుంచి కలకోట వరకు రూ. 3 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్ల పనులకు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఇందిరమ్మ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. రోడ్ల నిర్మాణాలతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రహదారి నిర్మాణంతో గ్రామాల మధ్య రాకపోకలు సులభమవుతాయని, వ్యవసాయం, వ్యాపారం, విద్య, వైద్యం వంటి రంగాలకు కొత్త ఊతం లభిస్తుందని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని గ్రామాల అభివృద్ధి అనే దృక్పథంతోనే ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, పీఆర్ ఇఇ మహేష్ బాబు, ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులకు పార్టీ అండగా ఉంటుంది: మాజీ ఎంఎల్ఏ పెద్ది





**ఖానాపూర్ డిసెంబర్ 24(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలంలో స్వల్ప ఓట్లతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థులను పరామర్శించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుండి సర్పంచి అభ్యర్థులుగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయిన అభ్యర్థులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికార పార్టీ ఆగడాలను తట్టుకొని పోలీసులు అధికారులు అధికార పార్టీ అనుకూలంగా పనిచేసినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గ్రామాలలో విరోచితంగా పోరాటం చేశారు. గ్రామాలలో మార్పు మొదలైంది అధికార కాంగ్రెస్ పార్టీకి గ్రామాలలో ప్రజలలో తీవ్ర వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో ఓటమిపాలైన అభ్యర్థులను ప్రజలు తప్పక ఆశీర్వదిస్తారు మరింత ధైర్యంతో ఆదే పోరాట స్ఫూర్తితో గ్రామాలలో ప్రజలకు సేవ చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఒడిసిఎంఎస్ ఛైర్మెన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీపీ, మండల పార్టీ నాయకులు, సర్పంచ్లు,వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రిస్మస్ సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీ

**హనుమకొండ,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** క్రిస్మస్ సందర్భంగా పేద మహిళలకు చీరల పంపిణీచేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని చీరలు పంపిణీ చేశారు. 31 వ డివిజన్ న్యూ శాయంపేట లో భాగంగా రైల్వే గేట్ ఇందిరమ్మ కాలనీ, రామప్ప కాలేజీ దగ్గర ఉన్న ఎస్సీ కాలనీ లోని మహిళా సోదరిమణులకు అందరికీ( సుమారుగా 600 మంది కి) క్రిస్మస్ పండుగ కానుక గా గౌరవ కార్పొరేటర్ మామిండ్ల రాజు తన సొంత ఖర్చులతో చీరలు ఈ రోజు ఈ చీరల పంపిణీ చేసినారు కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సురేందర్, నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## బిజెపి పార్టీలో చేరిన ఉపసర్పంచ్



**గంగాధర డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండలం కాసారం గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ బట్టు చంద్రశేఖర్ బిజెపి మం డల శాఖ అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో ఈరోజు బిజెపి పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారు పార్టీ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో మధురానగర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

### - మధురానగర్ సర్పంచ్ వేముల భాస్కర్



**గంగాధర డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ గ్రామంలోని 9వ వార్డు లో గ్రామ సర్పంచ్ వేముల భాస్కర్ గారు డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ వేముల భాస్కర్ గారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి సహకారంతో మధురానగర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రమాణస్వీకారం చేసిన మూడు రోజుల్లోనే అభివృద్ధి పనులను ప్రారంభించడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పాలకవర్గం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే, రైతు దినోత్సవం ఘనంగా నిర్వహణ








**పెద్దపల్లి డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెగడపల్లిలోని సన్‌షైన్ లెర్నింగ్ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్ డే మరియు రైతు దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు, తాతలు–ముత్తాతలు, తల్లిదండ్రులు హాజరై వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. ఈ సందరరేగా తాతలు–ముత్తాతల అందరిని ఘనంగా పూల వర్షం తో ఆహ్వానం పలికారు,వారు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఆనందంగా గడిపారు. పిల్లలతో కలిసి తాతలు–ముత్తాతలు నవ్వులు పూయిస్తూ కార్యక్రమాన్ని ఆస్వాదించడంతో పాఠశాల ఆవరణ మొత్తం ఆనందంతో నిండిపోయింది. పిల్లలు తమ తాత అమ్మమ్మలను గిఫ్ట్స్ అందించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ సయ్యద్ నసీర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, పిల్లల జీవితంలో తాతలు–ముత్తాతల పాత్ర అత్యంత కీలకమని, వారు పిల్లలకు మంచి విలువలు, సంస్కారం, నడవడి, జీవన పాఠాలను నేర్పిస్తారని తెలిపారు. కుటుంబ వ్యవస్థను బలపరచడంలో తాతలు–ముత్తాతల సేవలు అమూల్యమని పేర్కొన్నారు. అలాగే రైతుల ప్రాముఖ్యతపై మాట్లాడిన ఆయన, రైతులు సమాజానికి వెన్నెముక అని, మనం రోజూ తినే ఆహారం రైతుల కష్టానికి ఫలితమని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ రైతులను గౌరవించాలని, వారి సేవలను గుర్తించి విలువ ఇవ్వాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ తల్లిదండ్రులను ప్రేమతో చూసుకోవాలని, వారిని వృద్ధాశ్రమాలకు పంపకుండా ఇంట్లోనే ఆదరించాలని సూచించారు. పిల్లల కోసం తాతలు–ముత్తాతలు జీవితాంతం త్యాగాలు చేస్తారని, వారి ప్రేమను మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, రైతులు, తాతలు–ముత్తాతలు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలు పిల్లల్లో సంప్రదాయ విలువలు, రైతులపై గౌరవం పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగపడ్డాయని నిర్వాహకులు తెలిపారు.




# రాంహన్మాన్ నగర్ సర్పంచ్‌ను సన్మానించిన కేంద్ర మంత్రి...



**తిమ్మాపూర్,డిసెంబర్24(పీసీడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల సందర్బంగా తిమ్మాపూర్ మండలం లోని రాంహన్మాన్ నగర్ సర్పంచ్ గా గెలిచిన బీజేపీ కార్యకర్త పిస్క సౌజన్య–కృష్ణకిషోర్ లను కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ శాలువాతో సన్మానించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులకు బుధవారం సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సర్పంచ్ సౌజన్య, ఉప సర్పంచ్ అందె శేఖర్,వార్డు సభ్యులు మెండె రాధ, గుంటుక లత, ఉప్పులేటి ప్రవీణ్, కర్ణకంటి శ్రీనివాస చారి,పోరండ్లకు చెందిన నాంపల్లి సత్తయ్య, పతాకుల చుక్కయ్య, బాలయ్య పల్లి వార్డు సభ్యులు జాడి రాజు,వచ్చునూర్ వార్డు సభ్యులు వీణవంక అంజి, లకు సన్మానం చేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు. కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని దైర్యం గా ప్రజలకు సేవ లు చేయాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,వేల్పుల రవీందర్ యాదవ్,తక్కిటి దేవేందర్ రెడ్డి, ఉప్పులేటి జీవన్,గుంటుక రాజ్ కుమార్,మారం శివ,వెంకటేష్, తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఖమ్మం నగరాన్ని విషాదంలో ముంచిన ఘటన

### • చావులోనూ విడవని స్నేహం



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం నగరంలో చోటుచేసుకున్న హృదయ విదారక సంఘటన బుధవారం ప్రతి ఒక్కరి కళ్లను తడిపించింది. స్థానిక 53వ డివిజన్ సుల్తాన్‌నగర్‌కు చెందిన, ఎనిమిదో తరగతి చదువుతున్న ప్రాణ స్నేహితులు అబ్బాస్, శశాంక్‌లు సాగర్ కాలువలో గల్లంతై అనంతలోకాలకు చేరుకున్నారు. క్రిస్మస్ పండుగ సెలవుల వేళ, సరదాగా చేపలు పట్టేందుకు వెళ్లిన ఈ ఇద్దరు చిన్నారులు కాలువలో ఈత కొట్టేందుకు దిగినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే అనుకోని విధంగా నీటి ప్రవాహం పెరగడంతో ప్రమాదవశాత్తూ వారు మునిగిపోయారు. ఖమ్మం పోలీసులు, రెవెన్యూ అధికారుల గాలింపు చర్యల్లో బాగంగా ఖమ్మం గట్టయ్య సెంటర్‌కు చెందిన అబ్బాస్‌గా ఒకరి మృతదేహాన్ని గుర్తించగా, ఇంకొకరి మృతదేహం కోసం గాలిస్తున్నారు. ఈ సంఘటన మొత్తం నగరాన్ని విషాదంలోకి నెట్టేసింది. చిన్న వయసులోనే జీవితాన్ని కోల్పోయిన ఈ స్నేహితుల కథ వినగానే హృదయాలు కలత చెందుతున్నాయి. కలిసి నవ్వారు కలిసి ఆడుకున్నారు చివరకు కలిసి కాలయమునకు చిక్కుకున్నారు చావులోనూ వీడని వారి స్నేహం ప్రతి ఒక్కరినీ కన్నీళ్లకు గురిచేస్తోంది. అబ్బాస్, శశాంక్‌ల కుటుంబాల్లో నెలకొన్న విషాదాన్ని మాటల్లో చెప్పలేం. వారి అకాల మరణం ఖమ్మం నగరానికి తీరని లోటుగా మారింది. ఈ ఘటన చిన్నపిల్లల భద్రతపై సమాజం మరోసారి ఆలోచించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. ప్రాణ స్నేహితులైన అబ్బాస్, శశాంక్‌లకు ఇదే ఖమ్మం నగరం నుంచి చివరి నివాళి.

## సెంట్రల్ గవర్నమెంట్ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా ప్రముఖ న్యాయవాది సాయిని మల్లేశం...





**కరీంనగర్,డిసెంబర్24(పీసీడబ్ల్యూ న్యూస్):** సెంట్రల్ గవర్నమెంట్ న్యాయ విభాగ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా కరీంనగర్ కు చెందిన ప్రముఖ న్యాయవాది, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సాయిని మల్లేశం మాట్లాడుతూ భారత ప్రభుత్వ అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులుగా తనకు అవకాశం కల్పించిన కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో అటల్ స్మృతి వర్ష్ ప్రోగ్రాములు 24 నుండి 31 వరకు...

### - దేశానికి అపూర్వ సుపరిపాలన అందించిన మహానేత అటల్ బిహారీ వాజ్ పేయి...

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...




**కరీంనగర్,డిసెంబర్24(పీసీడబ్ల్యూ న్యూస్):** భారతరత్న, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి సందర్భంగా బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో అటల్ స్మృతి వర్ష్ ప్రోగ్రాములు ఈనెల 24 నుండి 31 వరకు కొనసాగుతాయని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. అటల్ స్మృతి వర్ష్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున ప్రోగ్రాం కోఆర్డినేటర్ , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో కరీంనగర్లో సమ్మేళన కార్యక్రమం, దీపోత్సవ కార్యక్రమం జరిగింది. కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో జరిగిన దీపోత్సవ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పాల్గొని వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలవేసి, దీపాలను వెలిగించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశానికి అపూర్వ సూపర్ పాలన అందించిన మహానేత అటల్ బిహారీ వాజ్ పేయి అని కొనియాడారు. ఆనాడు ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు, విప్లవత్మక మార్పులు ఇప్పుడు దేశానికి భవిష్యత్ తరాలకు బాటలు వేశాయన్నారు. వాజ్ పేయి దేశానికి చేసిన సేవలు భవిష్యత్తు తరాలకు గుర్తుచేసేలా, ఆయన గురించి తెలిసేలా అటల్ స్మృతి వర్ష్ పేరిట పార్టీ కార్యక్రమాలను రూపొందించిందని తెలిపారు. ఇట్టి ప్రోగ్రామ్ లన్ని బిజెపి శ్రేణులు విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , కన్న కృష్ణ, మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ, గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ, కార్పొరేటర్ మాజీ బండ రమణారెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, దాసరి రమణారెడ్డి, బండారి శ్రీనివాస్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# యుఎస్ఎఫ్ఐ రాష్ట్రకమిటీ సభ్యులుగా బొట్ల సాగర్ధ్ విద్యార్థి సమస్యలపై చేసిన పోరాటమే నన్ను ఈ స్థాయికి చేర్చింది

**రాష్ట్ర కమిటీ సభ్యులుగా నాపై మరింత భారం పెరిగింది: బొట్ల సాగర్**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలు హన్మకొండలో జరిగాయి. ఈ సమావేశాల్లో నూతనంగా రాష్ట్ర కమిటీకి సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొట్ల సాగర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ... 1984 సంవత్సరంలో రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో యుఎస్ఎఫ్ గా ఏర్పడి అనంతరం జాతీయస్థాయిలో యుఎస్ఎఫ్ఐ గా విస్తృత పరచబడి అనేక మంది విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేస్తుందన్నారు. ముఖ్యంగా హాస్టల్ సమస్యలు, టెక్నికల్ విద్యార్థుల సమస్యలు, యూనివర్సిటీ సమస్యలపై నిరంతరంగా ఉద్యమిస్తుందన్నారు. శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలుపరచాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రైవేటు యూనివర్సిటీల దోపిడీని అరికట్టాలని పోరాటాలు చేస్తున్నటువంటి సంఘం యుఎస్ఎఫ్ఐ అన్నారు. అదేవిధంగా కామన్ వివక్షత లేని విద్యా విధానం కావాలని, కె.జి నుండి పి.జి వరకు ఉచిత నిర్బంధ విద్యా కావాలని పోరాడుతుందన్నారు. భవిష్యత్తులో జిల్లాలో యూనివర్సిటీని ఏర్పాటుచేయాలని అనేక పోరాటాలు ఉంటాయని బొట్ల సాగర్ అన్నారు. నిష్పక్షతలేని విద్యార్థి పోరాటాలు ఎన్నో చేశానని, నాకు ప్రాధాన్యతనిచ్చి రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నిక చేసినందుకు, విద్యార్థుల సమస్యల సాధనకు నాపై మరింత భారం పెరిగిందని, ఈ సందర్భంగా గుర్తు చేస్తూ రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

# 23.02 ఎకరాల జర్నలిస్టుల ఇళ్ల స్థలాన్ని తక్షణమే అప్పగించాలి

**ఎంపీజే తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ డిమాండ్**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రెండున్నర దశాబ్దాల పోరాట ఫలితంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలకోసం కేటాయించిన 23.02 ఎకరాల భూమిని ఏలాంటి కాలయాపన లేకుండా తక్షణమే జర్నలిస్టులకు అప్పగించాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజే) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీజే జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం నగరానికి విచ్చేసిన అబ్దుల్ మజీద్ షోయబ్‌ను, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ –2843) జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి నేతృత్వంలో జర్నలిస్టు నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మం జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఇళ్ల స్థలాల సమస్యను వినతిపత్రం ద్వారా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ అంశంపై స్పందించిన అబ్దుల్ మజీద్ షోయబ్ మాట్లాడుతూ.. స్టేట్ పాలసీ పేరుతోనూ, ఖమ్మం జర్నలిస్టులకు వర్తించని సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ కాలయాపన చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. అర్హులైన జర్నలిస్టులకు న్యాయంగా రావాల్సిన ఇళ్ల స్థలాల అప్పగింత జరిగే వరకు ఎంపీజే జర్నలిస్టుల పోరాటానికి పరోక్షంగా సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం టిడబ్ల్యూజేఎఫ్ (హెచ్– 2843) జిల్లా అధ్యక్షులు టి. సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, సంవత్సరాల తరబడి ఇళ్ల స్థలాలను జాప్యం చేయడం తగదని విమర్శించారు. ఇళ్ల స్థలాల విషయంలో జరుగుతున్న నిర్లక్ష్యం కారణంగా జర్నలిస్టులు, వారి కుటుంబాలు తీవ్ర మానసిక, ఆర్థిక వేదనకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, మంత్రులు, రాజకీయ పార్టీ నాయకులు, జిల్లా అధికారులు హామీలిచ్చి ఆశ చూపడంతో సంవత్సరాలు తరబడి కిరాయి ఇండ్లలో జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. దీనిపై స్పందించిన ఎంపీజే రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ మజీద్ షోయబ్, జర్నలిస్టుల డిమాండ్ పూర్తిగా న్యాయమైనదని, ఇళ్ల స్థలాల మంజూరుకు ఎంపీజే సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కోశాధికారి అరవపల్లి నగేష్, నాయకులు కప్పల మధు, ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాసిమ్, జిల్లా కార్యదర్శి రజబ్ అలి తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ సేవలు అభినందనీయం





**కల్లూరు, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలోని యర్రబోయినపల్లి గ్రామంలో విద్యానగర్ కాలనీలో 'స్ఫూర్తి ఫౌండేషన్' సభ్యులు వరకా రామారావు ద్వారా మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు, కోట పుల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం 57 రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాజీ ఎంపీపీ బీరవల్లి రఘు మాట్లాడుతూ... స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేసే కార్యక్రమాలు అభినందనీయం. ఉన్నత చదువులు చదువుకునే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించటమే కాకుండా, చలికాలంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం. ఇలాంటి సమాజ సేవా చేయాలంటే గొప్ప వ్యక్తిత్వం, గొప్ప మనస్సు ఉండాలి అన్నారు. ఇంతమంచి కార్యక్రమలు మా గ్రామంలో చేస్తున్నందుకు 'స్ఫూర్తి ఫౌండేషన్' చైర్మన్ శ్రీవ్యాల్ కి, ధాతలకు, ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావుకి గ్రామ ప్రజల తరుపున బీరవల్లి రఘు, శ్రీను ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు ఉబ్బన బాబురావు, జల్లి రామకృష్ణ, మఱ్ఱెల వెంకటేశ్వర్లు, చెవుల నరేష్, కోట పుల్లయ్య, మల్లేశ్వరావు,తదితరులు, పాల్గొన్నారు.

# వాజ్‌పేయి శత జయంతిని పండుగలా నిర్వహించాలి

- ప్రతి గ్రామంలోనూ వాజ్‌పేయికి ఘన నివాళులు అర్పించండి
- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పిలుపు



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారత మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. డిసెంబర్ 25న వాజ్‌పేయి 100వ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ, దేశ రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన మహానాయకుడు వాజ్‌పేయి అని కొనియాడారు. ఆయన జయంతిని 'సుపరిపాలన దినోత్సవం'గా జరుపుకోవడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి, దేశ ప్రగతికి వాజ్‌పేయి చేసిన కృషిని నేటి తరానికి తెలియజేసేలా ఈ వేడుకలు ఉండాలని ఆయన ఆకాంక్షించారు.జిల్లాలోని ప్రతి పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల పరిధిలో వాజ్‌పేయి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని, పార్టీ జెండాను ఆవిష్కరించాలని కార్యకర్తలను కోరారు. కేవలం ఉత్సవాలుగానే కాకుండా, వాజ్‌పేయి స్ఫూర్తితో పేదలకు పండ్లు, రొట్టెల పంపిణీ, రక్తదాన శిబిరాలు వంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని నెల్లూరి కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# ఆదార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- మల్లంపల్లి మండల కేంద్రంలో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం-ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్







**మల్లంపల్లి మండల ప్రతినిధి డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదార్ సేవలను మల్లంపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ సూచించారు. ఈ మేరకు బుధవారం మల్లంపల్లి మండల కేంద్రంలోనీ గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతన ఆధార్ సేవా కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ–డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా మల్లంపల్లి మండల ప్రజలు ఆధార్ అప్డేట్ చేసుకోవడానికి, బయోమెట్రిక్ అడ్రస్, మొబైల్ నెంబర్ అప్డేట్ చేసుకోవడానికి ములుగు జిల్లా కేంద్రం కి రావలసి వచ్చేదనీ, దీనితో ప్రజల ఇబ్బందులు గమనించి ఆధార్ సేవా కేంద్రం మంజూరు కి కృషిచేసిన ములుగు జిల్లా కలెక్టర్ మరియు మీ సేవ కమిషనర్ కి మల్లంపల్లి ప్రజల తరఫున, ఐటీ శాఖ తరపున ధన్యవాదములు తెలిపారు. ఆధార్ సేవ కేంద్రం నిర్వాహకుడు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి అన్ని రకాల ఆధార్ సేవలను మల్లంపల్లి మండల ప్రజలకు అందించాలని మరియు ఆధార్ సంస్థ గైడ్లైన్స్ ప్రకారం సర్వీసులు అందించాలని,ఎటువంటి పొరపాటు లేకుండా దరఖాస్తు ఆన్లైన్ నమోదు చేయాలని అన్ని రకాల ఆధార్ నమోదుకు సంబంధించి ఫ్లే క్సీలు ఎల్లప్పుడు ఏర్పాటు చేయాలని సూచించారు.కార్యక్రమంలో మల్లంపల్లి ఎంపీడీవో యం డి రహీముద్దీన్ , మల్లంపల్లి సర్పంచ్ ల్యాధ శ్యామ్ రావు పంచాయతీ కార్యదర్శి పోలురాజు, తదితరులు పాల్గొన్నారు.అధిక రుసుము వసూలు చేస్తే 1947 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు

# వేములవాడలో సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం..




**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ, లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అనుపురంలో విద్యార్థినీ–విద్యార్థులు, బీఈడీ ట్రైనింగ్ ఉపాధ్యాయులు, టిటిసి ట్రైనింగ్ ఉపాధ్యాయులకు సిపిఆర్ (కార్డియో పల్మనరీ రీసస్సిటేషన్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ అధ్యక్షులు డాక్టర్ చికోటి సంతోష్, డాక్టర్ నాగార్జున చక్రవర్తి పాల్గొని గుండె నొప్పి, హార్ట్ ఎటాక్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిపిఆర్ ప్రాధాన్యతను విద్యార్థులకు సులభంగా వివరించారు. ఆధునిక యుగంలో ఒత్తిడిని ఎలా నియంత్రించుకోవాలో కూడా సూచనలు అందించారు.ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆఫ్ గోల్డెన్ శాతవాహన ఎల్.సి.ఎఫ్. కోఆర్డినేటర్ మానువాడ శంకర్ సమన్వయంలో జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గర్దాస్ విట్టల్ మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఆపద సమయంలో ఎంతోమందికి ప్రాణ రక్షణకు ఉపయోగపడతాయని అన్నారు.ఈ సందర్భంగా సేవలందించిన ఇద్దరు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, రమేష్, దేవేందర్, రమేష్, నికిత, నీరజ, పల్లవి, అలాగే రుసో కాలేజ్ బీఈడీ, టిటిసి ట్రైనింగ్ విద్యార్థినీ–విద్యార్థులు పాల్గొన్నారు.



# మాజీ ఉపసర్పంచ్ తండ్రి చిత్ర పటానికి పూల మాలలు వేసిన మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి...



**ఖానాపూర్ డిసెంబర్ 24.(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపురం మండలం అయోధ్య నగర్ గ్రామమాజీ ఉప సర్పంచ్ కూస లింగమూర్తి తండ్రి క్రి"శే కూస ఉపేందర్ రెడ్డి దశ దిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించిన మాజీ శాసనసభను పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉమా ఉపేందర్ రెడ్డి,సర్పంచ్లు, వార్డు సభ్యులు ,గ్రామ పార్టీ అధ్యక్షుడు మాజీ సర్పంచ్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవులకు ఎంపీ వద్దిరాజు క్రిస్మస్ శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర క్రిస్టియన్ సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఏసు ప్రభువు జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రిస్టియన్లు పరమ పవిత్రంగా భావిస్తూ క్రిస్మస్ ను భక్తిప్రపత్తులతో ఘనంగా జరుపుకుంటారని ఎంపీ రవిచంద్ర తన సందేశంలో పేర్కొన్నారు. ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ, శాంతి, సామరస్యం, కరుణ ఆనాడు, నేటికీ, ఏనాటికి కూడా ఆచరణీయం, అనుసరణీయమన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తన హయాంలో అన్ని ధర్మాలను సమదృష్టితో ఆదరించారని, రాష్ట్రంలో శాంతి వెల్లివిరిసిందని, మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతికి విశేష ప్రాధాన్యతనిచ్చారని చెప్పారు. మైనారిటీలను ఉన్నత విద్యావంతులను చేసేందుకు గాను పెద్ద సంఖ్యలో గురుకులాలను ప్రారంభించి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను కేసీఆర్ అందించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. విదేశాలలో ఉన్నత విద్యనభ్యసించాలని ఆసక్తి చూపే యువతకు ఓవర్సీస్ స్కాలర్ షిప్పుల పేరిట 20లక్షల చొప్పున ఉచితంగా సాయమందించారని ఆయన వివరించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రార్థనాస్థలాల మరమ్మత్తులు, సుందరీకరణకు నిధులు ఇచ్చేవారని, పేదలకు నూతన దుస్తులు బహూకరించడమే కాక ఎల్బీ స్టేడియంలో వేలాది మందిని ఆహ్వానించి విందు ఏర్పాటు చేసేవారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ఈ పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి భక్తిభావంతో, శ్రద్ధాసక్తులతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షిస్తూ క్రిస్టియన్ సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# న్యాయవాది చెంది మహేందర్ రెడ్డిని వరించిన కొత్త పదవి

**ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన చెంది మహేందర్ రెడ్డి**



**షాద్ నగర్,డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా, సెన్సార్ బోర్డు సభ్యుడుగా ఎన్నో ఉన్నతమైన పదవుల్లో కొనసాగిన షాద్ నగర్ పట్టణ సీనియర్ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డిని మరొక కొత్త పదవి వరించింది. కేంద్ర ప్రభుత్వ లా మరియు జస్టిస్ మంత్రిత్వ శాఖ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డిని సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ గా నియమించింది. మూడు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ పదవికై చెంది మహేందర్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా నియమించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కేంద్ర, రాష్ట్ర బిజెపి లీగల్ సెల్ మరియు న్యాయవాద పరిషద్ నాయకులకు న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇకపై ఆయన మూడు సంవత్సరాల పాటు సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ గా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని కేసులలో స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా వ్యవహరించనున్నారు.

# ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోండి

**కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోను విస్మరించడం బాధాకరం**

**ప్రోటోకాల్ పాటించకపోవడం దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించడమే**

**జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేష్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్**

**కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు**



**కరీంనగర్ టౌన్ డిసెంబర్ 24(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రోటోకాల్ పాటించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ , జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సర్పంచ్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిన్న కరీంనగర్ సి.ఎస్.ఐ ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించబడ్డాయని, ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నగర ప్రతినిధులను కలుపుకొని సంబంధిత అధికారులు కార్యక్రమాన్ని సమన్వయం చేసే ప్రయత్నం చేసారు కాన ఈ కార్యక్రమానికి సంబంధించి విడుదలైన ఫోటోలు మరియు సమాచారంలో మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఫోటోను మరియు వారి పాల్గొనడాన్ని పూర్తిగా విస్మరించారు అని అన్నారు. ఇలా జరగడం ఇదే మొదటిసారి కాదని ఇటీవల జరిగిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో (7వ వార్డు) వారి నియోజకవర్గం పరిది అయినప్పటికీ కార్యక్రమం అంశాలు అధికారిక ఫోటోలు, సమాచారంలో పొందుపరచలేదని ఆయన గుర్తు చేశారు. ఇలా పునరావృతంగా ఒక ఉన్నత విద్యావంతుడు, అత్యంత గౌరవప్రదమైన వృత్తిలో ఉన్న, ఒక దళిత ప్రజాప్రతినిదిని విస్మరించడం వల్ల ప్రజల్లో అయోమయం ఏర్పడుతోందని, అధికార యంత్రాంగం ఉద్దేశపూర్వకంగా సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకొని ఇలా వ్యవహరిస్తుందా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధులకు తగిన గౌరవం, గుర్తింపు ఇవ్వడం అత్యంత అవసరం అని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని, దీనికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఇది ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో దళితుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవలసి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి అనిల్, జీడి రమేష్, సముద్రాల లక్ష్మణ్, జుంజుపల్లి వివేక్, గొట్టే బాబు, కనకం విద్యాసాగర్, యూత్ కాంగ్రెస్ నాయకులు మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# 'జి రాం జీ' బిల్లును రద్దు చేయాలి

**కార్మిక వర్గంకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోల్డ్ ఎత్తివేయాలి**

**రైతుకు నష్టం కలిగించే నల్లచట్టాలు రద్దు చేయాలి.**

**వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి వెంకట్, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు**




**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా డిసెంబర్ 26వ తేదీన 'వి బి జి రాంజీ' బిల్లు రద్దు చేయాలని కోరుతూ జిల్లావ్యాప్తంగా జీవో కాపీలు దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. 2005లో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం యూపీఏవన్ ప్రభుత్వం వామపక్ష పార్టీల ఎంపీల మద్దతు వ్యవసాయ కార్మిక సంఘం దేశవ్యాప్త ఉద్యమాల ఫలితంగా చట్టం రావడం జరిగింది దీని కారణంగా దేశంలో కోట్లాదిమంది నిరుపేదలకు వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరికింది దేశంలో ఆర్థిక వ్యవస్థ మరింత పెరిగిందన్నారు. 100 రోజులు పని కల్పించడం జరిగింది. దాని ఫలితంగా గ్రామీణ ప్రాంతంలో పేదలకు కూలీలకు కొంత ఆర్థిక ఉపశమనం దొరికింది కానీ నేడు కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ నాయకత్వంలో గ్రామీణ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పార్లమెంట్లో పెట్టిన విక్షిత్ భారత్ రోజుగర్ మిషిన్ అనే పథకం తీసుకొచ్చి కూలీలకు 60 రోజులు పని దినాలు తగ్గించారు. 90 శాతం కేంద్ర బడ్జెట్ కేటాయించాలి కానీ 60శాతం కేంద్రం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలని రాష్ట్రాలపై భారం మోపారు. దీని కారణంగా చట్టం పోయి స్కీమ్ గా వచ్చి ఈ బిల్లు కేంద్ర ప్రభుత్వ దయాదాక్షనాలా మీదనే ఆధారపడింది. దేశంలో 35 కోట్ల మంది ఉన్న వ్యవసాయ కూలీలు ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. ఒకవైపు యంత్రాలు వచ్చి పనుకోల్పోతున్నారు. మరోవైపు ఉపాధిచట్టమును షరతులు విధించటం సరైనది కాదని, వెంటనే 'విబిజి రామ్ జి' బిల్లును ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి బి వెంకట్ సిఐటియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రైతు రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరావు బుధవారం ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన ప్రెస్ మీట్ లో తెలియజేశారు. వి బి జి రామ్ జి బిల్లు రద్దు, లేబర్ కోడ్ 4 చట్టాలు రద్దు చేయాలని, రైతు చట్టాలు రద్దు చేయాలని కోరుతూ డిసెంబర్ 26న నిరసన కార్యక్రమాలు జనవరి 8 నుండి 19 వరకు గ్రామ గ్రామాన ప్రచార జాతాలు, 19వ తేదీన కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల దగ్ధం కార్యక్రమాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ ప్రెస్ మీట్ లో బుర్రి ప్రసాద్, పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, తుమ్మ విష్ణు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నున్న రమణకు జోహార్లు

**ఘనంగా రమణ రెండో వర్ధంతి**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మాజీ పిడిఎస్యు నాయకులు కబడ్డీ క్రీడాకారుడు నున్నరమణ మన నుండి దూరమై నేటికి రెండు సంవత్సరాలవుతున్నది. అన్న లేనిలోటు క్రీడాకారులు గాని, ప్రగతిశీల శక్తులకు బాధాకరమైనది. ఆయిన బాధను దిగమింగుతూ ధైర్యంతో అన్న ఆశయాల కోసం పనిచేయాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నూన్న నాగేశ్వరావు, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. రామయ్య నాయకుల కొనియాడారు. బుధవారం నున్న రమణ రెండో వర్ధంతి సందర్భంగా ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో వాలీబాల్ క్రీడాకారులు వాకర్స్, స్లిమ్ జిమ్ మిత్రులు అన్నకు నివాళులర్పించి అనంతరం సంతాప సభ కామ్రేడ్ కె. శ్రీనివాస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరిగినది. ఈసభలో కామ్రేడ్ నున్న నాగేశ్వరావు, జి. రామయ్య పాల్గొని మాట్లాడుతూ .. నున్నరమణ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అన్నారు. రమణ ఉన్నారంటే అదొక ధైర్యం, క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చే మహోన్నత వ్యక్తి అని, ప్రజాస్వామ్యంలో ప్రజలకు గాని, స్నేహితులకు గాని ఎక్కడైనా అన్యాయం జరిగిందంటే తాను ఉన్నానంటూ ధైర్యంగా ముందుకు వచ్చి ఆ సమస్యను పరిష్కరించే దశలో ఎన్ని ఆటుపోట్లు ఎదుర్కొనైనా పరిష్కరించగలిగే ధైర్యశీలి, అలాంటి వ్యక్తి మన నుండి దూరమై రెండు సంవత్సరం అయినప్పటికీ తనులేని లోటు మనకు స్పష్టంగా కనిపిస్తున్నది. అయినప్పటికీ అన్న ఉన్నాడని, ధైర్యంతో అన్నా లక్ష్యాల కోసం, ఆశయాల కోసం మన నిత్యం పనిచేయాలని, మన మధ్య ఉన్నవారికి ఏమైనా అన్యాయం జరిగిన రమణ స్ఫూర్తితో మనం ఆ సమస్య పరిష్కారం కోసం క్రీడాకారులు అందరూ కూడా ముందుకుసాగిన్నప్పుడు మాత్రమే అన్నకు నిజమైన నివాళులర్పించినట్లు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో స్లిమ్ జిమ్ కోచ్ శ్రీను, చంటి, నాగరాజు, పల్లి ఉపేందరు, జీడి ఉపేందర్, అడ్వకేట్ రాంబాబు, వాలీబాల్ క్రీడాకారులు భాస్కర్ నాయుడు, వెంకటరెడ్డి, జగన్, సుధాకర్, మూర్తి, దుర్గ, మాధవరావు, శశి, వీరన్న, పాషా, రమేష్ వసంతరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కూచన మైత్రి తేజల్ అసాధారణ

# ప్రతిభకు ప్రతిష్టాత్మక అవార్డు




**హన్మకొండ డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :**కూచన మైత్రి తేజల్ జాతీయ స్థాయి కళా ఉత్సవంలో తన అసాధారణ ప్రతిభను ప్రదర్శించి ప్రతిష్టాత్మక అవార్డును గెలుచుకొని రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన అనేక మంది ప్రతిభావంతులైన కళాకారుల మధ్య ఆమె ప్రదర్శన ప్రత్యేకంగా ఆకట్టుకుని న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకుంది.సాంకేతిక నైపుణ్యం, భావవ్యక్తీకరణ,వేదికపై ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రదర్శన ద్వారా ఆమె జాతీయ వేదికపై తన ప్రత్యేక గుర్తింపును సాధించారు.ఈ ఘన విజయానికి వెనుక ఆమె గురువు బొంపెల్లి సుధీర్ రావు కీలక పాత్ర ఎంతో విశేషమైనది.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే దిశగా ఆయన అందించిన నాణ్యమైన శిక్షణ,క్రమశిక్షణతో కూడిన సాధన,కళాపట్ల ఉన్న అంకితభావం మైత్రి తేజల చేతల్ కు ఈ స్థాయిలో విజయాన్ని అందించాయి.ప్రతి దశలోనూ గురువు అందించిన మార్గనిర్దేశం,ప్రోత్సాహం ఆమెకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలకంగా నిలిచాయి.జాతీయ స్థాయి కళా ఉత్సవంలో లభించిన ఈ అవార్డు మైత్రి తేజల్ వ్యక్తిగత విజయమే కాకుండా ఆమె కుటుంబానికి,గురువుకు,కళా సంస్థకు,రాష్ట్రానికి గర్వకారణంగా మారింది.ఈ సందర్భంగా పలువురు కళా ప్రముఖులు, సాంస్కృతిక రంగ నిపుణులు ఆమెను అభినందిస్తూ, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.యువతలో కళాపట్ల ఆసక్తిని పెంపొందించడంలో ఇటువంటి విజయాలు కీలక పాత్ర పోషిస్తాయని వారు పేర్కొన్నారు.గురు%-%శిష్య పరంపర విలువలను ప్రతిబింబిస్తూ సాధించిన ఈ విజయం,క్రమశిక్షణ,కృషి,అంకితభావంతో ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చనే సందేశాన్ని సమాజానికి అందిస్తోంది.మైత్రి తేజల్ సాధించిన ఈ ఘన విజయం రాబోయే తరాల కళాకారులకు ప్రేరణగా నిలవనుంది.

## మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులుగా ఉపేందర్ రెడ్డి...



**ఆత్మకూర్ :డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారి ఆదేశానుసారం ఆత్మకూర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా మండలంలోని సర్వేపల్లి గ్రామ సర్పంచ్ కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద సమావేశమై ఫోరమ్ అధ్యక్షులుగా సర్వపల్లి సర్పంచ్ ఉపేందర్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారి ఆదేశాను సారం పనిచేస్తూ రాబోయే కాలంలో సర్పంచ్‌ల సమస్యల సాధనకు కృషి చేస్తామన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 30న వైకుంఠ ఏకాదశి



**యాదగిరిగుట్ట: డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఈ నెల 30వ తేదీన వైకుంఠ ఏకాదశి (ఉత్తర ద్వార దర్శనం) సందర్భంగాదయాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని దర్శించాల్సిందిగా రాష్ట్ర రోడ్ల&భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిలి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలి నిఆలయ ఈఓ వెంకట్రావు ,ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు..

## నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటా ...

**- ఎనిమిదో వార్డు సభ్యులకు కృతజ్ఞతలు: చిప్పలపల్లి రేణుక పరశురాములు**





**రామన్నపేట డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :**నీర్నంల గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎనిమిదవ వార్డు లో తనకు ఓటు వేసిన ప్రతి వ్యక్తికి కృతజ్ఞతలు నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉండి రాబోయే రోజుల్లో 8వ వార్డు సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తనకు ఓటు వేసిన ప్రతి వ్యక్తికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతూ నిరంతరం ఎనిమిదో వార్డు సభ్యులకు అందుబాటులో ఉంటానని తెలిపినారు

## రామన్నపేట మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**- రెబ్బాస్. రాములు రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు**




**రామన్నపేట డిసెంబర్ 24 (పిసిడబ్ల్యూ న్యూస్) :**రామన్నపేట మండలం పరిసర గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులకు రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపినారు వారి యొక్క సలహాలు సూచనలు తీసుకొని నియోజకవర్గ ఏర్పాటుకు వారి సహకారం తప్పకుండా ఉంటుందని తెలిపినారు

# సెంచరీలతో దుమ్ముదులిపిన కోహ్లీ, రోహిత్ శర్మ



## ప్రారంభమైన విజయ్ హజారే ట్రోఫీ
## పరుగుల వరద పారించిన దిగ్గజాలు

భారత దేశవాళీ వన్డే టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజే టీమ్ ఇండియా దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తమ బ్యాట్‌లతో మైదానంలో పరుగుల వరద పారించారు. ఒకవైపు విరాట్ కోహ్లీ అంతర్జాతీయ స్థాయి మైలురాయిని అధిగమించగా, మరోవైపు రోహిత్ శర్మ తన ట్రేడ్ మార్క్ ఇన్నింగ్స్‌తో అభిమానులను ఉర్రూతలూగించారు. ఢిల్లీ తరఫున బరిలోకి దిగిన విరాట్ కోహ్లీ ఆంధ్రప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో కేవలం ఒక్క పరుగు తీయడం ద్వారా విరాట్ లిస్ట్-ఎ క్రికెట్‌లో 16,000 పరుగుల చారిత్రక రికార్డు మైలురాయిని చేరుకున్నారు. సచిన్ టెండూల్కర్ తర్వాత ఈ ఘనత సాధించిన రెండో భారతీయ బ్యాట్స్‌మన్‌గా విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లీ కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లీ. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఈ మైలురాయిని అందుకున్న 9వ ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. 299 పరుగుల లక్ష్యఛేదనలో కోహ్లీ కేవలం 83 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశారు. 110 బంతుల్లో 131 పరుగులు చేసి వెనుదిరిగాడు కోహ్లీ. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ టీమ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. మరోవైపు విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా ముంబై జట్టు తరఫున ఆడుతున్న రోహిత్ శర్మ, సిక్కింతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడారు. కేవలం 61 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్న రోహిత్, మొత్తంగా 94 బంతుల్లో 155 పరుగులు (18 ఫోర్లు, 9 సిక్సర్లు) సాధించి ఔట్ అయ్యారు. 237 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని రోహిత్ తన ఒంటిచేత్తో ఛేదించి ముంబైకి ఘనవిజయాన్ని అందించారు. జైపూర్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో రోహిత్‌ను చూడటానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. దేశీయ 50 ఓవర్ల టోర్నమెంట్లు (విజయ్ హజారే వంటివి), అంతర్జాతీయ వన్డేలు రెండింటినీ కలిపి 'లిస్ట్-ఎ' క్రికెట్‌గా పరిగణిస్తారు. ఇందులో అత్యధిక పరుగుల రికార్డు ఇంగ్లాండ్ దిగ్గజం గ్రాహం గూచ్ (22,000 పైచిలుకు) పేరిట ఉంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరు కలిసి తమ జట్ల కోసం ఇరువురు సెంచరీలతో ఆకట్టుకున్నారు. ఈ ఇద్దరు దిగ్గజాలు ఫామ్‌లోకి రావడం భారత క్రికెట్ అభిమానులకు పెద్ద పండగ లాంటి వార్త.

# ఇషాన్ కిషన్ కేవలం 33 బంతుల్లో సెంచరీ



విజయ్ హజారే ట్రోఫీలో బుధవారం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లో సెంచరీ చేసి కొత్త రికార్డు సృష్టించాడు, కానీ కొన్ని గంటల్లోనే జార?ండ్ కెప్టెన్ ఇషాన్ కిషన్ వైభవ్ రికార్డును బద్దలు కొట్టాడు. ఇషాన్ కిషన్ కేవలం 33 బంతుల్లో సెంచరీ చేసి తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగించాడు. ఇషాన్ అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో సెంచరీ సాధించాడు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, విజయ్ హజారేలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు వీరిద్దరి పేరిట లేదు. బిహార్ కెప్టెన్ సకిబుల్ ఘనీ కేవలం 32 బంతుల్లో సెంచరీ సాధించాడు. విజయ్ హజారే ట్రోఫీలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు సకిబుల్ ఘనీ పేరిట నమోదైంది. ఇషాన్ కిషన్ విధ్వంసకర ఇన్నింగ్స్ సోషల్ మీడియాలో బాగా చర్చనీయాంశమైంది. 27 ఏళ్ల ఇషాన్ కిషన్ కేవలం 39 బంతుల్లో 125 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుంచి 7 ఫోర్లు, 14 సిక్సులు వచ్చాయి. కర్ణాటకపై ఇషాన్ స్ట్రైక్ రేట్ 300 కంటే ఎక్కువగా ఉంది. దీంతో అభిమానులు ఈ బ్యాట్స్‌మెన్‌ను 2026 టీ20 ప్రపంచ కప్ కోసం టీమ్ ఇండియాలో ఎంపిక చేయాలని సంతోషిస్తున్నారు. బిహార్ తరఫున వైభవ్ సూర్యవంశీ 84 బంతుల్లో 190 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి 16 ఫోర్లు, 15 సిక్సులు వచ్చాయి. బిహార్ కెప్టెన్ సకిబుల్ ఘనీ 40 బంతుల్లో 128 పరుగులతో అజేయంగా నిలిచాడు. అతను 10 ఫోర్లు, 12 సిక్సులు కొట్టాడు. వీరిద్దరితో పాటు ఆయుష్ లోహరుకా 56 బంతుల్లో 116 పరుగులు చేశాడు. ఈ ముగ్గురి సెంచరీల సహాయంతో బీహార్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 574 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని గెలిపించిన ఇషాన్ కిషన్ విజయ్ హజారే ట్రోఫీలో మిడిల్ ఆర్డర్‌లో ఆడాడు. ఆరో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన ఇషాన్ కేవలం 39 బంతుల్లో 125 పరుగులు చేశాడు. ఇషాన్ అద్భుతమైన ఇన్నింగ్స్ సహాయంతో జార?ండ్ 50 ఓవర్లలో 412 పరుగుల భారీ స్కోరు సాధించింది.

# సందిగ్ధంలో పడిన యష్ దయాళ్ భవిష్యత్తు



ఐపీఎల్ 2025లో ఆర్‌సీబీ విజయంలో కీలక పాత్ర పోషించి, ఆ తర్వాత 2026 సీజన్ కోసం రూ. 11 కోట్లకు పైగా భారీ ధరతో రిటైన్ అయిన యష్ దయాళ్ ఇప్పుడు తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. జైపూర్‌లోని ఒక మైనర్ బాలిక చేసిన ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో, బెయిల్ కోసం యష్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. జైపూర్ పోక్సో కోర్టు అతని పిటిషన్‌ను కొట్టివేయడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో సంచలనంగా మారింది. రాజస్థాన్‌కు చెందిన ఒక 17 ఏళ్ల బాలిక యష్ దయాళ్‌పై తీవ్ర ఆరోపణలు చేసింది. క్రికెట్ కెరీర్‌లో సహాయం చేస్తానని నమ్మించి, ఎమోషనల్‌గా బ్లాక్‌మెయిల్ చేస్తూ గత రెండేళ్లుగా తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. యష్ దయాళ్‌పై ఇది రెండో కేసు. ఇప్పటికే ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఒక మహిళను పెళ్లి పేరుతో మోసం చేశాడనే ఆరోపణలపై ఇందిరాపురం పోలీస్ స్టేషన్‌లో సెక్షన్ 69 కింద కేసు నమోదైంది. జైపూర్ కేసులో బాధితురాలు మైనర్ కావడంతో పోలీసులు అత్యంత కఠినమైన పోక్సో చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. జైపూర్ కోర్టులో విచారణ సందర్భంగా యష్ దయాళ్ తరపు న్యాయవాదులు.. ఇది తప్పుడు కేసు అని, కక్షపూరితంగానే పెట్టారని వాదించారు. అయితే, ప్రాథమిక ఆధారాలను పరిశీలించిన ధర్మాసనం, బాధితురాలు మైనర్ కావడంతో ఈ కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. అంతకుముందు రాజస్థాన్ హైకోర్టు కూడా అతనికి స్టే ఇవ్వడానికి నిరాకరించిన సంగతి తెలిసిందే. యష్ దయాళ్‌పై ఇన్ని ఆరోపణలు ఉన్నప్పటికీ, ఆర్‌సీబీ యాజమాన్యం అతన్ని రిటైన్ చేసుకోవడంపై సోషల్ మీడియాలో భారీ ఎత్తున విమర్శలు వస్తున్నాయి. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్న ఆటగాడిని జట్టులో ఉంచుకోవడంపై అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ పోలీసులు అరెస్ట్ చేస్తే లేదా విచారణ వేగవంతమైతే, ఐపీఎల్ 2026 నుంచి యష్ దయాళ్‌ను తప్పించే అవకాశం ఉంది. ఇప్పటికే యూపీ టీ20 లీగ్ నుంచి అతన్ని నిషేధించినట్లు వార్తలు వచ్చాయి. మైదానంలో వికెట్లు పడగొట్టి హీరోగా మారిన యష్ దయాళ్, ఇప్పుడు కోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చింది. చట్టం తన పని తాను చేసుకుపోతుందని కోర్టులు స్పష్టం చేస్తున్న వేళ, ఈ యువ క్రికెటర్ భవిష్యత్తు ఇప్పుడు సందిగ్ధంలో పడింది. దీనిపై ఆర్‌సీబీ ఫ్రాంచైజీ అధికారికంగా ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# 36 బంతుల్లో సెంచరీ.. 54 బంతుల్లో 150..


## • విజయ్ హజారే ట్రోఫీలో
## వైభవ్ సూర్యవంశీ బీభత్సం



బీహార్ సంచలనం 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ దేశవాళీ క్రికెట్‌లో మరోసారి చరిత్ర సృష్టించాడు. విజయ్ హజారే ట్రోఫీ 2025-26లో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఈ క్రమంలో దక్షిణాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డును కేవలం 10 బంతుల తేడాతో బద్దలు కొట్టాడు. రాంచీలోని జేఎస్‌సీఏ ఓవల్ మైదానంలో అరుణాచల్ ప్రదేశ్‌పై వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. కేవలం 84 బంతుల్లో 190 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 16 ఫోర్లు, 15 భారీ సిక్సర్లు ఉన్నాయి. 226 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన వైభవ్, కేవలం 36 బంతుల్లోనే తన సెంచరీ పూర్తి చేశాడు. ఇది విజయ్ హజారే ట్రోఫీ చరిత్రలో రెండో వేగవంతమైన సెంచరీగా రికార్డులకు ఎక్కింది. కొద్దిలో డబుల్ సెంచరీ మిస్ అయినప్పటికీ, అతను సృష్టించిన ప్రభంజనం మాత్రం మామూలుగా లేదు. లిస్ట్-ఏ క్రికెట్‌లో అతివేగంగా 150 పరుగుల మార్కును అందుకున్న ఆటగాడిగా వైభవ్ సూర్యవంశీ ఇప్పుడు చరిత్ర సృష్టించాడు. గతంలో ఈ రికార్డు ఏబీ డివిలియర్స్ పేరిట ఉండేది. డివిలియర్స్ 2015 ప్రపంచకప్‌లో వెస్టిండీస్‌పై 64 బంతుల్లో 150 పరుగులు పూర్తి చేశాడు. అయితే, వైభవ్ కేవలం 54 బంతుల్లోనే 150 పరుగుల మైలురాయిని చేరుకుని, డివిలియర్స్ కంటే 10 బంతులు తక్కువ ఆడి ఈ వరల్డ్ రికార్డును తన సొంతం చేసుకున్నాడు. కేవలం 14 ఏళ్ల 272 రోజుల వయసులోనే లిస్ట్-ఏ క్రికెట్‌లో సెంచరీ సాధించిన అతి పిన్న వయస్కుడైన ఆటగాడిగా వైభవ్ ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఇప్పటి వరకు ఏ ప్రొఫెషనల్ వన్డే టోర్నీలోనూ ఇంత చిన్న వయసులో ఎవరూ సెంచరీ చేయలేదు. ఇటీవలే ఐపీఎల్ వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఇతడిని భారీ ధరకు కొనుగోలు చేయగా, ఈ ఇన్నింగ్స్‌తో తానెందుకు స్పెషలో వైభవ్ మరోసారి నిరూపించుకున్నాడు. అండర్-19 ఆసియా కప్ ఓటమి బాధ నుంచి త్వరగానే కోలుకుని, సీనియర్ స్థాయిలో ఈ అద్భుత ప్రదర్శన చేయడం విశేషం.

# నా ఫేవరేట్ హీరోయిన్ కాజల్

## టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి



టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి తన ఫేవరేట్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ అని తెలిపాడు. తాజాగా పాన్ ఇండియా మూవీ ఛాంపియన్ ప్రమోషన్ కార్యక్రమంలో పాల్గొన్న నితీష్ కుమార్ రెడ్డి.. ఈ విషయాన్ని వెల్లడించాడు. ఛాంపియన్ హీరో రోషన్‌తో నితీష్ కుమార్ రెడ్డి సరదాగా చిట్ చాట్ చేశాడు. ఈ మూవీకి సంబంధించిన విషయాలతో పాటు వ్యక్తిగత ఇష్టాల గురించి మాట్లాడుకున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఛాంపియన్ రిలీజ్ అవుతుందని రోషన్ చెప్పగా.. తప్పకుండా చూస్తానని నితీష్ తెలిపాడు. ఈ ఇద్దరు స్నేహితుల్లా చాలా సరదాగా చిట్ చాట్ చేశారు. రోషన్ అనస్వర రాజన్ జంటగా ప్రదీప్ అద్వైతం రూపొందించిన పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు నిర్మించాయి. ఇప్పటికీ ఈ మూవీ టీజర్, ట్రైలర్, సాంగ్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది. విజయ్ హజారే ట్రోఫీలో ఆంధ్ర జట్టుకు కెప్టెన్‌గా నితీష్ కుమార్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు. బెంగళూరు వేదికగా ఢిల్లీతో ఆంధ్ర టీమ్ తొలి మ్యాచ్ ఆడుతుంది. ఢిల్లీ తరఫున కోహ్లీతో పాటు రిషభ్ పంత్ బరిలోకి దిగాడు.

# సూర్యకుమార్ వల్లే శుభ్‌మన్ గిల్‌పై వేటు

## • మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప విమర్శ

టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కారణంగానే శుభ్‌మన్ గిల్‌పై వేటు పడిందని మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప అన్నాడు. ఇద్దరూ ఫామ్‌లో లేని ఆటగాళ్లను కొనసాగించడం జట్టుకు శ్రేయాస్కారం కాదనే భారత సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకున్నారని అభిప్రాయపడ్డాడు. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 బరిలోకి దిగే భారత జట్టును ఇటీవల బీసీసీఐ ప్రకటించిన సంగతి తెలిసిందే. రెగ్యులర్ టీ20 టీమ్‌లో రెండు మార్పులు చేసిన సెలెక్టర్లు.. మిగతా జట్టును కొనసాగించారు. పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడిన వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌ను తప్పించి ఇషాన్ కిషన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ ఓపెనర్‌గా ఎంపిక చేశారు. జితేశ్ శర్మను తప్పించి రింకూ సింగ్‌ను తీసుకున్నారు. అక్షర్ పటేల్‌కు తిరిగి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. తాజాగా ఈ టీమ్ గురించి మాట్లాడిన రాబిన్ ఊతప్ప.. సూర్య వల్లే గిల్‌పై పక్కనపెట్టాల్సి వచ్చిందన్నాడు. 'ప్రపంచకప్ నేపథ్యంలో జట్టులో ఫామ్‌లో లేని ఒక్క ఆటగాడిని మాత్రమే కొనసాగించవచ్చు. అంతకంటే ఎక్కువ మందిని తీసుకుంటే జట్టుకు ఇబ్బందులు ఎదురవుతాయి. సూర్యకుమార్ యాదవ్ ఈ మధ్య అంతగా పరుగులు చేయడం లేదు. అందుకే శుభ్‌మన్ గిల్ జట్టులో చోటు దక్కలేదని నా అభిప్రాయం. సూర్య ఫామ్‌లో లేడని నేను చెప్పలేను. కానీ అతను పరుగులు చేయడం లేదు. శుభ్‌మన్ గిల్ మాత్రం ఫామ్‌లో లేడు. అతను పరుగులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాడు. శుభ్‌మన్ గిల్ కాస్త గందరగోళంగా కనిపిస్తున్నాడు. సౌతాఫ్రికాతో సిరీస్‌లో లుంగి ఎంగిడి అద్భుతంగా బౌలింగ్ చేశాడు. అతను శుభ్‌మన్ గిల్‌ను తన బంతులతో ఇబ్బంది పెట్టాడు.

# నేటివిటీకి దగ్గరగా దండోరా కథ

## నేడు విడుదల కానున్న చిత్రం



శివాజీ, నవదీప్, బిందు మాధవి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 25న గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. 2.16 గంటల నిడివితో 'దండోరా' ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి 15 మార్పులు సూచించింది. ఇందులో వాడిన కొన్ని అసభ్య పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించింది. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితమని పేర్కొంటూ గమనిక ఇవ్వాలని సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో తాజాగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మలయాళంలో ఎక్కువ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలొస్తుంటాయి. అలా మన దగ్గర ఎందుకు రావనే ఆలోచనల్లో నుంచి ఈ కథ రాసుకున్నట్లు తెలిపారు. 'అందరూ టీజర్, పాటలు చూసి దీన్ని 'బలగం'తో పోలుస్తున్నారు. నిజానికి దానికి, దీనికి ఏ పోలిక లేదు. వ్యక్తి చనిపోయిన తర్వాత నుంచి ఆ శవాన్ని ఖననం చేసేవరకు ఈ కథ ఉంటుంది. ఆ శవాన్ని పూడ్చనీయకుండా ఓ ఊరి వాళ్లు ఎందుకు అడ్డుకున్నారు? అసలు ఆ ఊరి సమస్య ఏంటి? దానికి పరిష్కారం దొరికిందా? లేదా? అనే అంశాలతో దీన్ని రూపొందించాం' అని చెప్పారు.

# ఆఖరికి సావే సచ్చిపోయింది

## మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల




నాయికా ప్రధానమైన కథలకు కేరాఫ్‌గా మారిపోతున్నారు రష్మిక. 'ది గర్ల్‌ఫ్రెండ్' తర్వాత ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న మరో చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు . బ్యాక్‌గ్రౌండ్‌లో డైలాగులతో రష్మిక పాత్రను పరిచయం చేశారు. 'నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది' అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి. ప్రతీకారం తీర్చుకునే 'మైసా' పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంలో అమాయకమైన యువతిగా ఆకట్టుకున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న, ఇప్పుడు తన నెక్ట్స్ మూవీ 'మైసా' కోసం వెరైటీ అవతారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ గ్లింప్స్‌లో రష్మిక కనిపించిన విధానం ఆమె కెరీర్‌లోనే తొలిసారి అని చెప్పాలి. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్, కళ్లలో రగిలే కోపం? ఒక గిరిజన తిరుగుబాటు యువతిగా ఆమె ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకు రొమాంటిక్, ఫీల్ గుడ్, కమర్షియల్ పాత్రలతో అభిమానులను మెప్పించిన రష్మిక, ఈసారి పూర్తిగా రెబల్ యాక్షన్ మోడ్‌లోకి మారిపోయింది. గ్లింప్స్‌లో వినిపించే వాయిస్ ఓవర్ పాత్రలోని గాంభీర్యాన్ని మరింత పెంచగా, సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రాణం పోసింది. ప్రతి ఫ్రేమ్‌లో ఇంటెన్సిటీ కనిపిస్తూ, 'మైసా' ఓ సాధారణ యాక్షన్ సినిమా కాదని ఈ గ్లింప్స్ స్పష్టంగా చెబుతోంది. 'మైసా' అంటే 'అమ్మ' అని అర్థం. గోండు గిరిజన తెగల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమా, అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి కథగా ఉండనున్నట్లు తెలుస్తోంది. స్వేచ్ఛ, పోరాటం, భావోద్వేగాల మేళవింపుతో ఈ చిత్రాన్ని ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా మలుస్తున్నారు. రష్మికతో పాటు, 'పుష్ప 2'లో విలన్ పాత్రతో మెప్పించిన తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్‌తోనే 'మైసా'పై అంచనాలు భారీగా పెరిగాయి. రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఫెరోషియస్, ఇంటెన్స్ పాత్రగా ఇది నిలవనుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.


# ఢిల్లీలో మెగా హంగామా..

# 'పెద్ది' షూటింగ్ లో రామ్ చరణ్!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం తన తాజా చిత్రం 'పెద్ది' షూటింగ్‌లో ఫుల్ బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా మూవీపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలు ప్రేక్షకుల్లో విపరీతమైన హైప్‌ను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా టీజర్‌లోని క్రికెట్ షాట్, 'చికిరి చికిరి' పాటలోని స్టెప్పులు జనాలను బాగా ఆకట్టుకున్నాయి. బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌తో పాటు పలువురు బాలీవుడ్ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వచ్చే ఏడాది మార్చి 27న చెర్రీ బర్త్‌డే కానుకగా సినిమా విడుదలకు సిద్ధమవుతుండటంతో, చిత్ర యూనిట్ షూటింగ్‌ను వేగంగా పూర్తి చేసే పనిలో ఉంది. ప్రస్తుతం 'పెద్ది' షూటింగ్ ఢిల్లీలో జరుగుతోంది. ఈ షెడ్యూల్ కోసం చిత్రబృందం రాజధానిలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. అరుణ్ జైట్లీ క్రికెట్ స్టేడియం, ఏపీ భవన్, పార్లమెంట్ పరిసరాలు, ఇండియా గేట్ వంటి ప్రముఖ ప్రదేశాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. అంతేగాక ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం అండ్ లైబ్రరీతో పాటు ప్రధాని కార్యాలయ పరిధిలోనూ షూటింగ్ జరుగనుందన్న సమాచారం సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఈ నేపథ్యంలో రామ్ చరణ్ ప్రైమ్ మినిస్టర్ మ్యూజియం, లైబ్రరీని సందర్శించి అధికారులతో భేటీ అయిన ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'ఆర్ఆర్ఆర్' తర్వాత ఉత్తరాదిలో చరణ్‌కు ఏర్పడిన భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఇప్పుడు ఢిల్లీలో స్పష్టంగా కనిపిస్తోంది. షూటింగ్ ప్రాంతాలకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండగా, అక్కడి పోలీస్ సిబ్బంది కూడా చరణ్‌తో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించడం విశేషం. ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక లొకేషన్లలో షూటింగ్ జరగడం చూస్తే, దర్శకుడు బుచ్చిబాబు సానా ఈ సినిమాను ఎంతో ప్రత్యేకంగా రూపొందిస్తున్నారని అభిమానులు భావిస్తున్నారు. మొత్తంగా 'పెద్ది' రామ్ చరణ్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందన్న అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి.






# ప్రభాస్ 'రాజాసాబ్' సెన్సార్ పూర్తి..

# 3 గంటలకు పైగా రన్ టైం

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన 'ది రాజా సాబ్' సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హారర్ కామెడీ మూవీ తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కాబోతోంది. ఈ చిత్రంలో నిధి అగర్వాల్, మాళవికా మోహనన్, రిద్ధికుమార్ హీరోయిన్లుగా నటించారు. సినిమా ట్రైలర్, పాటలు ఇప్పటికే విడుదలై మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ డిసెంబర్ 27న హైదరాబాద్‌లో భారీ ప్రీ-రిలీజ్ ఈవెంట్ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ సినిమాకు సెన్సార్ పూర్తయింది. సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి యు/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. మరోవైపు, ఈ సినిమా రన్ టైమ్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. మొత్తం రన్ టైం 183 నిమిషాలు (3 గంటల 3 నిమిషాలు)గా ఉంది. ఇన్ని గంటల పాటు ప్రేక్షకులను దర్శకుడు మారుతి థియేటర్ లో కూర్చోబెట్టగలరా అనేది ఆసక్తికరంగా మారింది. చాలా కాలం తర్వాత ప్రభాస్ నుండి వస్తున్న వింటేజ్ స్టైల్ మూవీ కావడంతో, ఫ్యాన్స్ సినిమా కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# అఖండ-2 మేకింగ్ వీడియో విడుదల



బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'అఖండ 2' ఈ సినిమాలోని కొన్ని పవర్‌ఫుల్ సన్నివేశాలను జార్జియాలో రూపొందించారు. తాజాగా ఆ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించి మేకింగ్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ప్రస్తుతం ఈ సినిమా థియేటర్‌లో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. 'అఖండ 2: తాండవం' భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే తొలి ఆట నుంచే మిక్స్‌డ్ టాక్‌ను ఎదుర్కొన్న ఈ సినిమా, ఆ తర్వాత నెగటివ్ జోన్‌లోకి వెళ్లడంతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. తొలి వారంలోనే తీవ్ర తడబాటుకు గురైన ఈ చిత్రం, చివరకు డిజాస్టర్ దిశగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. 'అఖండ' సినిమా ఘన విజయం సాధించడంతో, దానికి సీక్వెల్‌గా వచ్చిన 'అఖండ 2'పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. దాంతో ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ కూడా భారీగా జరిగింది. తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, తమిళనాడు, మలయాళం, హిందీ భాషలు, ఓవర్సీస్ మార్కెట్ కలిపి రూ.103 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ నమోదైంది. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా భారీ నష్టాలతో ముగిసే అవకాశం ఉందని అంచనా. 'అఖండ 2' బాక్సాఫీస్ పరంగా నిరాశపరిచినా, నందమూరి బాలకృష్ణ తన 50 ఏళ్ల సినీ కెరీర్‌లో తొలిసారి 100 కోట్ల గ్రాస్ మైలురాయిని అధిగమించారు. డిజాస్టర్ టాక్ వచ్చిన సినిమాతో కూడా ఈ స్థాయి వసూళ్లు సాధించడం విశేషమని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సినిమాపై మరింత ఆసక్తి పెంచేందుకు మేకర్స్ అఖండ 2 మేకింగ్ వీడియో విడుదల చేశారు. ఇందులో బాలయ్య యాక్షన్ సీన్స్, బోయపాటి డైరెక్షన్, లొకేషన్ ఇవన్నీ కూడా ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇందులోని పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్‌ని జార్జియాలో రూపొందింగా, ఇవి అలరిస్తున్నాయి.

# అనుమానాలపై క్లారిటీ ఇచ్చిన కియారా..

ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తోంది. ఈమధ్య పండంటి బిడ్డకు జన్మనిచ్చిన ఈమె ఇప్పుడిప్పుడే బయటకు వస్తూ.. పలు మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటూ.. పలు విషయాలను అభిమానులతో పంచుకుంటోంది. ఈ క్రమంలోనే గత కొన్ని రోజులుగా ఈమె ప్రెగ్నెన్సీపై వస్తున్న వార్తలకు.. పెరిగిపోతున్న అనుమానాలకు తాజాగా స్పందించి క్లారిటీ ఇచ్చింది కియారా అద్వానీ. ఈ ఏడాది తెలుగులో రామ్ చరణ్ హీరోగా నటించిన గేమ్ చేంజర్ సినిమాలో నటించింది. ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచింది. ఇక బాలీవుడ్లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన వార్ 2 సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా కూడా పెద్దగా విజయాన్ని అందించలేదు.. ఇక ఇందులో టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ కూడా కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. ఇకపోతే ఈ సినిమాలో ఈమె బికినీ ధరించింది. అదే సమయంలో ప్రెగ్నెంట్ కూడా.. దీంతో ఈమె బికినీ సన్నివేశాల కోసం ఏఐ ఉపయోగించారంటూ కొంతమంది కామెంట్లు చేశారు. దీనిపై కూడా ఆమె స్పందించింది. అసలు విషయంలోకి వెళ్తే తాజాగా ఒక మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కియారా అద్వానీ మాట్లాడుతూ.. "నేను ఎప్పుడు గరరే దాల్చాను? ఎలా షూటింగ్స్ మేనేజ్ చేశాను? అని చాలామంది అనుమానపడ్డారు. భయపడకు అంటూ నా కడుపులో ఉన్న బిడ్డకు భరోసా ఇచ్చేదాన్ని.. అటు గరరే దాల్చినపుడు ఏడు నెలల వరకు షూటింగ్స్ లో పాల్గొన్నాను. అలా పాల్గొన్న ప్రతిసారి చిత్ర బృందం నాకు ఎంతో సహాయపడింది" అంటూ తెలిపింది. అలాగే వార్ 2లో బికినీ సన్నివేశంపై వస్తున్న వార్తల గురించి మాట్లాడుతూ.. "దీనిని చాలామంది ఏఐ అనుకున్నారు. కానీ బికినీ ఫిజిక్ కోసం కఠోరమైన క్రమశిక్షణ కూడా పాటించాను.."అంటూ తెలిపింది. మొత్తానికైతే ఇన్ని రోజులు తన గరరే గురించి వస్తున్న వార్తలకు క్లారిటీ ఇచ్చింది

